

సిఎంను కలిసిన ఎంఎల్‌సి 'పర్వతరెడ్డి'

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్

తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. సిఎం పలు విషయాలను చంద్రశేఖర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఇటీవల నెల్లూరులో జరిగిన విద్యా సదస్సు గురించి చంద్రశేఖర్ రెడ్డి సిఎంకు వివరించారు. విద్యా సదస్సు నిర్వహిం చడంపై సిఎం జగన్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని అభినందించారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చంద్రశేఖర్‌రెడ్డికి సిఎం సూచించారు.

సిఎంను కలిసిన ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డి

దేశాభివృద్ధిలో భవన నిర్మాణ కార్మికులు కీలకం

సిడబ్ల్యూఎఫ్ఐ నేతలు -నేటి నుంచి జాతీయ సమావేశాలు

ప్రజాశక్తి-నెల్లూరు

భవన నిర్మాణానికి పునాది ఎంత కీలకమో దేశాభివృద్ధికి సైతం భవన నిర్మాణ రంగ కార్మికుడు అంతే కీలకమని..ఆలిండియా భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు యు.పి.జోసఫ్, ఎం.సాయిబాబు పేర్కొన్నారు. ఈ నెల 15,16,17 తేదిలల్లో మూడు రోజుల పాటు నగరంలో జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు జరగనున్నాయి. ఈ నేపధ్యంలో గురువారం విఆర్‌సి క్రీడా మైదానం నుంచి భవన నిర్మాణ రంగంలో పలు విభాగాల్లో పనిచేసే కార్మికులతో ప్రదర్శన చేపట్టారు. ముత్తుకూరు గెట్ సెంటర్‌కు చేరుకొని బహిరంగ సభ నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించి బహిరంగ సభను ప్రారంభించారు. సభలో ముందుగా ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి,భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు కె.అజయ్‌కుమార్ అధ్యక్షతన సభ జరిగింది. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు ఎపిలో 50 లక్షల మంది ఉన్నార న్నారు. చట్టం ప్రకారం సెస్స్ ద్వారా వసూలైన రూ. 8 వేల కోట్ల రూపాయలు సంక్షేమ బోర్డులో ఉన్నాయన్నారు. గడిచిన మూడేళ్ల నుంచి ఈ సంక్షేమ బోర్డు నుంచి కార్మికులకు చెల్లింపులు జరగలేదన్నారు. ఆ సంక్షేమ బోర్డులో ఉన్న నగదును రాష్ట్ర ప్రభుత్వం దొడ్డిదారిన వినియోగించుకుంటుందన్నారు. భవన నిర్మాణ కార్మికులు అందరూ కలిసి ఐక్య పోరాటానికి సిద్ధం కావాల న్నారు. ఈ సమావేశాల్లో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే విధంగా ప్రణాళికను రూపొందించనున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టం, పథకాల రక్షణ, మెరుగైన పథకాల సాధనకు కార్యోన్ముఖులను చేసేందుకు ఈ సమావేశాలు నగరంలో జరుగు తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన సిడబ్ల్యూఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి యు.పి.జోసఫ్ మాట్లాడుతూ జాతీయ అభివృద్ధిలో, జాతీయ ఆధాయంలో సైతం ఎంతో కీలకమైందని భవన నిర్మాణ రంగమన్నారు. అటువంటి నిర్మాణ రంగానికి సంబంధించిన సమస్యలపై ప్రభుత్వాలు, పాలకులు పరిగణలోకి తీసుకోవడం లేదన్నారు. ఆల్ ఇండియా భవన నిర్మాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు ,సిఐటియు ఆల్ ఇండియా కోశాధికారి, సీనియర్ నాయకులు ఎం.సాయిబాబు మాట్లాడుతూ దేశంలో భవన నిర్మాణం ఎక్కడ జరిగినా ఎపిలో పనిచేసే కార్మికులందరికీ ప్రాతినిధ్యం వహించే ఏకైక సంఘమే ఆల్ ఇండియా భవన నిర్మాణ కార్మిక సంఘం అన్నారు. బహిరంగ సభకు అధ్యక్షత వహించి సిఐటియు ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పోరేట్ విధానం వల్ల కార్మిక రంగం తీవ్ర ఇబ్బందులకు గురౌతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మిక సంక్షేమ బోర్డును తిరిగి మరలా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకొని పెండింగ్ క్లైయింలు పరిష్కరించాలన్నారు. ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి. ఉమా మహేశ్వరరావు, భ.ని.కా జిల్లా ప్రధాన కార్యదర్శి, అధ్యక్షులు అల్లాడి గోపాల్, ఛాన్‌బాషా, కాయం శ్రీనివాసులు, నగర కార్యదర్శి పెంచలయ్య, నాయకులు కొండా ప్రసాద్, ఖలీల్ బాషా, ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు ఆర్గా, ఎస్ఆర్ బిల్డర్స్ అధినేత సుధాకర్ పాల్గొన్నారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు

బహిరంగ సభకు హాజరైన జనం

'జగనన్న సురక్ష' అమలుపై సూచనలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేటి నుంచి జరిగే జగనన్న సురక్ష కార్యక్రమం ఇంటింటా సర్వేలో భాగంగా శిక్షణా కార్యక్రమం డాక్టర్ జువేరియా భాను ఆధ్వర్యంలో గురు వారం జరిగింది. ఎఎన్ఎంలు, సిహెచ్‌ఒలు, ఇంటింటా సర్వేలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి కుటుం బంలో భాగంగా గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలు , వద్దులకు ఆరోగ్య లోపాలు ఉంటే గుర్తించి వాటి వివరాలు ముందుగా సర్వే ద్వారా నమోదు చేయాలన్నారు. పీహెచ్ఎన్ వరలక్ష్మి , హెల్త్ సూపర్వైజర్లు ఎం శ్రీనివాసరావు, ఎన్ వి సుశీల ఏఎన్ఎంలు మరియు సిహెచ్ ఓలు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

తోటపల్లిగూడూరు :అన్ని వర్గాల సంక్షేమమే ము ఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని వైసిపి నాయకులు ఇసనాక రమేష్ రెడ్డి, కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని వర కవిపూడి సచివాలయంలో గురువారం నూతన పెన్షన్ల పంపిణీ జరిగింది. రమేష్ రెడ్డి, శంకరయ్య గౌడ్ మాట్లా డుతూ ఎపి ప్రభుత్వం సమా జంలోని అన్ని వర్గాల సంక్షేమం, అభివద్ధికి కట్టుబడి ఉంద న్నారు. సచివా లయం ఉద్యోగులు, వైసిపి నాయకులు ఉన్నారు.

పద్మావతిని సన్మానిస్తున్న దృశ్యం

ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం సభ్యురాలుగా పద్మావతి

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగంలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్న డాక్టర్ కెవి పద్మావతి ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఒంగోలు పాలక మండలి సభ్యురాలుగా గవర్నర్ అబ్దుల్ నజీర్ చేత నియమిం పబడ్డారు. పద్మావతి ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఈసి మెంబర్‌గా మూడేళ్లపాటు కొనసాగుతారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవికుమార్ మాట్లాడుతూ ఇది తమ కళాశాలకు ఎంతో గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు డాక్టర్ పద్మావతిని అభినందించారు.

ప్రణాళికాబద్ధంగా నిమజ్జన ఏర్పాట్లు

ప్రజాశక్తి -నెల్లూరు :వినాయక చవితి పండుగ సందర్భంగా నగర వ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న వినాయక విగ్రహాల నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఇరుకళల పరమేశ్వరి ఆలయం సమీపంలోని నిమజ్జనం ఘాట్, పెన్నా బ్యారేజీ తిక్కన పార్కు దగ్గర ఏర్పాటు పనులను కమిషనర్ గురువారం పర్యవేక్షించారు.కమిషనర్ మాట్లాడుతూ పండుగ అనంతరం నిమజ్జనం కార్యక్రమం కోసం ఘాట్ వద్ద భారీ క్రేన్ లు, మర బోట్లు, బారికేడ్ల ఏర్పాటు, రాత్రి పూట లైటింగ్, సి.సి కెమెరాల నిఘా పర్యవేక్షణ, ట్రాఫిక్ కంట్రోల్ నిమిత్తం మైక్ అనౌన్స్మెంట్ తదితర వసతులు కల్పించాలని ఆదేశించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలలో పరిశీలన

ప్రజాశక్తి -నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ పోలింగ్ కేంద్రాలను కమిషనర్ వికాస్ మర్మత్ గురువారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం, బి.ఈ.డి కళాశాల, బి.వి.ఎస్ గర్ల్స్ హైస్కూలు, పత్తివారి స్కూల్, మోడరన్ స్కూల్, ఎమ్.ఎస్. ఎమ్ హైస్కూలు, వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్, నలంద ఇంగ్లీషు మీడియం స్కూల్, తదితర మున్సిపల్ ప్రైమరీ, ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆయా కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు, ఇతర సదుపాయాలు కల్పిం చాలని ఎన్నికల అధికారులకు సూచించారు. ఏ.ఈ.ఆర్.ఓ లు దేవీ కుమారి, నిర్మాలనంద బాబా, ఇతర అధికారులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారుల ఎంపిక పూర్తి

ప్రజాశక్తి -పొదలకూరు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలస్థాయి లో జరిగిన క్రీడాకారుల ఎంపికలు గురువారంతో ముగిశాయి. ఈ నెల 13,14 తేదీలలో మండలం మహమ్మదాపురం దొడ్ల సుబ్బా రెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఎంపికలు జరిగాయి. ఆ వివరాలను సర్వేపల్లి నియోజక వర్గం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కో ఆర్డినేటర్, మహమ్మదాపురం హైస్కూల్ పీడీ విజయ విశ్వేశ్వరన్ వెల్లడించారు. పొదలకూరు మండల పరిషత్ అభివద్ధి అధికారి టి. నగేష్ కుమారి ,మండల విద్యా శాఖాధికారి శేషాద్రి వాసు,

మహమ్మ దాపురం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సిహెచ్ .రామకష్ణయ్య, పొదలకూరు, తాటిపర్తి, హెచ్‌ఎం కె. సనత్ కుమార్, నాగమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలలో క్లబ్ ఏర్పాటు

ప్రజాశక్తి-కందుకూరు : బ్యూరో అఫ్ ఇండియన్ స్టాండర్డ్ క్లబ్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేశామని, క్లబ్‌కు మెంటార్‌గా భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులు శీతాళం విప్ర నారాయణను నియ మించినట్లు ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి మాట్లాడారు. ఫస్ట్ అసిస్టెంట్ ఎం .రమణయ్య, స్టాఫ్ సెక్రెటరీ పెరుగు ప్రసాదు, సీనియర్ ఉపాధ్యాయులు షేక్ సంధాని భాష పాల్గొన్నారు.

పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి-ఉలవపాడు : ఉలవపాడు మండలం, రామాయపట్నం ఎంపిపి ఎస్ మెయిన్ పాఠశాలను గురువారం తహాశీల్దార్ బ్రహ్మయ్య ,మండల విద్యాశాఖ అధికారి ఎం ఈ ప్రసాదరావు ఆకస్మిక తనిఖీ చేశారు. వారు పాఠశాలలోని రికార్డులను మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించారు. బ్రహ్మయ్య మాట్లాడుతూ నాడు - నేడు కార్యక్రమాలు వేగవంతం చేయాలని మధ్యాహ్నం భోజన పథకం నిర్వాహకులకు సక్రమమైన పద్ధతిలో రుచికరంగా భోజనాలు విద్యార్థులకు అందించాలని తెలిపారు. ఎంఇఒ-2 రమణయ్య పాఠశాల హెడ్ మాస్టర్ బ్రహ్మయ్య ఉన్నారు.

టిడిపి ఉద్యమానికి మద్దతు : సిపిఐ

ప్రజాశక్తి-కందుకూరు : మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులకు నిరసనగా చంద్రబాబు నాయుడుని జైలు నుంచి విడుదల చేయాలన్న డిమాండ్‌తో టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు సిపిఐ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య సిపిఐ నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపి గురువారం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడారు. సిపిఐ నాయకులు వై ఆనందమోహన్, ఎస్ కె హుస్సేన్ ,నత్త మాధవరావు, బాల బ్రహ్మ, ఉప్పుటూరు మాధవరావు పాల్గొన్నారు.

తెలుగు మహిళల పాదయాత్ర

ప్రజాశక్తి-కందుకూరు : నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో తెలుగు మహిళలు గురువారం పాదయాత్ర నిర్వహించారు. కందుకూరులోని పార్టీ కార్యాలయము నుంచి మొదలైన పాదయాత్ర, కొండముడుసుపాలెం చేరుకోగానే, అక్కడ రామాలయంలో పూజలు నిర్వహించారు. కందుకూరు పట్టణంతో పాటు అన్ని మండలాల నుంచి 50 మందికి పైగా మహిళలు మోపాడు చేరుకున్నారు. తర్వాత మోపాడు వద్ద సత్య సాయి బాబా మందిరం వరకు పాదయాత్ర నిర్వహించి, చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. తెలుగు మహిళలు నెల్లూరు పార్లమెంట్ మహిళా కార్యదర్శి బత్తిన ఆదెమ్మ, దావులూరి శేషమ్మ, సింగమనేని పద్మ, బుజ్జమ్మ, రావి సరిత, ముప్పరాజు హారిక, అత్తంటి శ్రీలక్ష్మి, శ్రీలత, వెంకటరత్నం, ద్రాక్షాయని, పార్వతి, ఎస్తేరమ్మ, ఇంకా పలువురు పాల్గొన్నారు.

హిందీ భాషా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : పోకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో హిందీ భాషా దినోత్సవం గురువారం ఘనంగా జరిగినది. హెచ్‌ఎం మాట్లా డుతూ హిందీ భాష దేశభాషగా నేర్చుకోవాలన్నారు. హిందీ మాస్టర్ బి వి రమణ మాట్లాడుతూ 343(1) ఆర్టికల్ రాజ్యాంగం లో హిందీ భాషను జాతీయ భాషగా గుర్తించారన్నారు. ఎస్సే రైటింగ్ డిబేట్ హిందీ, సాంగ్స్ గెలుపొందిన విద్యార్థులకు బహు మతులు ప్రదానం చేశారు.

'ఒవెల్' పాఠశాలలో

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్:11వ డివిజన్, సరస్వతి నగర్ లోని ఒవెల్ మోడ్రన్ పాఠశాలలో హిందీ దివాస్ వేడుకలు సెప్టెంబర్ 14న ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఓవెల్ పాఠశాలల సిఎమ్‌డి ఆర్. వేణు వచ్చారు. ఆయన మాట్లాడుతూ భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగతం చేసి ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు దోహదపడినందున్నారు. గాంధీజీ స్ఫూర్తి తో 1949 సెప్టెంబర్ 14న హిందీని కేంద్ర ప్రభుత్వం అధికార భాషగా గుర్తించిందన్నారు. ఈ వేడుకల సందర్భంగా 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు కహానీ, వ్యాకరణం, సంభాషణ్, ఏకపాత్రాభినయ్, నాటక్, కవిత - కవిపరిచయ్, సమీక్ష ఇలా వివిధ అంశాలను ప్రదర్శించారు. ప్రిన్సిపల్ యు రమణయ్య నాయుడు మాట్లాడుతూ హిందీ భాష విశిష్టతను వివరించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జిఎం మహదేవ్, డి.జి.యం. శ్రీనివాస్, ప్రైమరీ ఇన్‌ఛార్జి ఎం రమాదేవి, హై స్కూల్ ఇంఛార్జి ప్రసాద్ రెడ్డి, ఏ.జి.యం. సునీల్ ఉన్నారు.



ఒవెల్ పాఠశాలలో..

నిరసన దీక్షలతో వైసిపిలో వణుకు : టిడిపి

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి ఆధ్వర్యంలో కందుకూరులో చేపట్టిన రిలే నిరాహార దీక్షలతో వైసిపి నేతల్లో వణుకు మొదలైందని నియోజవర్గ పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు. స్థానిక శాసనసభ్యుడు పోలీసులపై ఒత్తిడి తెచ్చిమరీ తమ రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని మార్పించారని విమర్శించారు. నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయటాన్ని నిరసిస్తూ, కందుకూరు పట్టణంలోని పార్టీ కార్యాలయం దగ్గర రెండో రోజు రిలేనిరాహార దీక్షలు కొనసాగాయి. నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ శాసన సభ్యులు డాక్టర్ దివి శివరాంతో సహా పలువురు నేతలు దీక్షలో కూర్చున్నారు. పార్టీ సీనియర్ నాయకులు మాల్యాద్రి ఆరి చేత దీక్షలను ప్రారంభింపజేశారు. వైసిపి నేతలు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని నాగేశ్వరరావు హెచ్చరించారు. దివి శివరాం మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నిప్పు అని, ఆయనకు చెదలు పట్టించాలనుకోవడం సాధ్యమయ్యే పని కాదన్నారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రూరల్ మండల అధ్యక్షులు నార్నే రోశయ్య, గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పార్టీ సాంస్కతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల వెంకట రమణయ్య, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, దీక్షలకు సిపిఐ నేతలు సంఘీభావం తెలిపారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు ఆధ్వర్యంలో రైతు సంఘం కన్వీనర్ బలిజేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు మద్దతు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు దీక్షలు ముగియగా, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, ఇంటూరి నాగేశ్వరరావు గారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

నెల్లూరు :మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ ను నిరసిస్తూ రూరల్ ఎంఎల్ఎ కార్యాలయంలో నాయకులు వినూత్న రీతిలో ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. గురువారం రెండవ రోజు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కార్యాలయంలో చంద్రబాబు కోసం నేను సైతం అంటూ అభిమానులు రక్త సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అవసరమైన రక్తాన్ని సిరంజి ద్వారా ఇవ్వగా నేతలు ఆ రక్తంతో సంతకాలు చేసి చంద్రబాబు అరెస్టును ఖండించారు. టిడిపి రాష్ట్ర నాయకులు పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి, జిల్లా నేతలు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఉన్నారు.

కందుకూరులో..

పోషకాహారంపై అవగాహన

పొదలకూరు :మండలంలోని డేగపూడిలో అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం పోషణ్ మాసోత్సవాలను నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు పిల్లల తల్లులు ఈ మాసోత్సవాల్లో పాల్గొన్నారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్ ఎం .జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ పోషక విలువలు ఉండే ఆహారం గురించి వివరించారు. రాగులు, జొన్నలు, సజ్జలు వేరుశనగ చిక్కిలు ఆకుకూరలు ,పాలు పండ్లు మొదలైన వాటి యొక్క ప్రాధాన్యతను వారికి వివరించారు. ఉమెన్ పోలీస్ ఎస్‌కె చాందిని అంగ న్‌వాడీ కార్యక ర్తలు మీనమ్మ, లక్ష్మి లావణ్య ఉన్నారు.

విద్యుత్ మోటార్ చోరీ

ప్రజాశక్తి-గుడ్లూరు :విద్యుత్ మోటారు పంపు సెట్ రాత్రికి రాత్రి చోరీకి గురైనట్లు గుడ్లూరు మండలం, సాలిపేట కు చెందిన ఎండ్లూరి సుబ్బారావు గుడ్లూరు పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. స్థానిక సచివాలయం పక్కన నిర్మిస్తున్న మినీ వైద్య కేంద్రానికి నీరు పట్టేందుకు విద్యుత్తు మోటారు పంపు పంపుసెట్టు ఏర్పాటు చేసినట్లు, మోటారు పంపు చెట్టును గుర్తించిన గుర్తు తెలియని దొంగలు రాత్రికి రాత్రి సుమారు 12, 000 రూపాయలు విలువైన మోటార్ పంపుసెట్టుని ఎత్తుకుపోయారని బాధితుడు ఫిర్యాదులు పేర్కొన్నారు.

'ప్రకాశం'లో ఎన్‌సిసి నూతన బ్యాచ్ ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు :ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో 2023వ సంవత్సరానికి గురువారం బెటాలియన్ అధికారులు 14 మంది విద్యార్థులను ఎన్‌సిసికి ఎంపిక చేశారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఎంపిక ప్రక్రియం మధ్యాహ్నం వరకు కొనసాగింది. 42వ బెటాలియన్ అధికారులు సుబేదార్ మేజర్ కెఎం పుష్పరాజ్, హవల్దార్ సందీప్ సింగ్‌లతోపాటు కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్లు హిమాంషా, సంతోష్ ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్నారు. 14 మంది విద్యార్థులను ఈ కొత్త బ్యాచ్‌కి ఎంపిక చేశారు. గత రెండేళ్లలో ఎంపికైన 44 విద్యార్థుల్లో 17 మంది సి సర్టిఫికెట్, 27 మంది బి సర్టిఫికెట్ కు అర్హత సాధించారని ఎన్‌సిసి అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం 40 మంది బ్యాచ్‌కి ప్రకాశంలో ఉన్న అనుమతికి 80 మందికి పెంచాలని ఉన్నతాధికారులకు చేసిన విజ్ఞప్తి సానుకూల పరిశీలనలో ఉందని అకడమిక్స్ ఇన్చార్జి ఎస్‌ఎం మీరావలి, కాలేజీ ఎన్‌సిసి ఆఫీసర్ హిమాంషా, సంతోష్ లు వెల్లడించారు. మూడేళ్లలో ఇంజనీరింగ్ కాలేజీలో ఎన్‌సిసి యూనిట్ సాధించిన ప్రగతి అద్భుతంగా ఉందని మేజర్ కెఎం పుష్పరాజ్ హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎంపికైన క్యాడెట్స్ ను కరస్పాండెంట్ రామయ్య, టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ్ శ్రీనివాస్ అభినందించారు. ఆఫీసర్ల ఆదేశాల మేరకు నిత్యం డ్రిల్ శిక్షణను కొనసాగించి రైఫిల్ షుటింగ్లో అగ్రగామిగా నిలవాలని వారు ఉద్బోధించారు. ఇంజనీరింగ్ కోర్సులకు దీటుగా ఎన్‌సిసి విభాగాన్ని పటిష్ఠ పరచడంలో మేనేజ్మెంట్ తీసుకుంటున్న శ్రద్ధాసక్తులు అభినందనీయమని, వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని ప్రిన్సిపల్ సిహెచ్ రవికుమార్ ఆకాంక్షించారు.

పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి -నెల్లూరు :వర్షాకాలపు వాతావరణ పరిస్థితులకు అనుగు ణంగా నగర వ్యాప్తంగా డ్రెయిన్ కాలువల్లో పూడి కతీత పనులు, మురుగు పారుదలకు చర్యలు, దోమల వ్యాప్తి నిర్మూలన వంటి వివిధ అంశాలపై ప్రత్యేక దష్టి సారించాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా వేదాయపాలెం, అయ్యప్ప గుడి, ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్, తదితర ప్రధాన మార్గాల్లోని ప్రాంతాలను గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానికంగా జరుగుతున్న పారిశుధ్య పనులను కమిషనర్ పర్యవేక్షించి అధికారులు, సిబ్బందికి వివిధ సూచనలు జారీ చేశారు. నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, శానిటరీ సూపర్వైజర్ లు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

HDFC BANK

హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్.

బ్రాంచి చిరునామా: 1వ అంతస్తు, శ్రీ హరీ టవర్స్, నెం.59ఏ-1-5/1, మేరీస్ స్టెల్లా కాలేజ్ ప్రక్కన, విజయవాడ-520008, ఫోన్: 0866-2429130. రిజిస్టర్డు ఆఫీసు: హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ హౌస్, సేనపతి బపత్ మార్గ్, లోవర్ పెరల్ (పడమర), ముంబాయి-400013. CIN: L65920MH1994PLC080618, Website: www.hdfcbank.com

స్వాధీనత ప్రకటన

హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్ (పూర్వపు హెచ్.డి.ఎఫ్.సి లిమిటెడ్ ను హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్‌తో విలీనం చేయబడింది, గౌరవనీయమైన యన్.సి.ఎల్.టి-ముంబై 17 మార్చి 2023 నాటి ఆర్డర్ ద్వారా ఆమోదించబడిన సమ్మేళనం పథకం ద్వారా పరిమితం చేయబడింది). వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 నందు చెప్పబడిన సెక్షన్ 13(12) ప్రకారము సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 3 తో చదవబడే సదరు చట్టం నందలి సెక్షన్ 13(2) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ ఈ దిగువ వివరముగా చెప్పబడిన ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు)ను ఈ సంబంధిత నోటీసు/లు నందు చెప్పబడిన విధముగా బకాయి మొత్తములను మరియు దానిపై తదుపరి వడ్డీ, సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగు వాటితో కలిపి ఈ నోటీసు అందిన తేది నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు/లు జారీ చేయడమైనది.

	ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు)	మొత్తం బకాయిలు	డిమాండ్ నోటిసు తేది.	స్వాధీనత నోటిసు తేది.	సెక్యూర్డ్ అస్సెట్(లు) / స్థిరాస్తి వివరములు
1	శ్రీ వెంకటేశ్వర్లు బొల్లిగారల (రుణగ్రహీత) మరియు శ్రీమతి హజరతమ్మ బొల్లిగారల (సహ-రుణగ్రహీత)	ది. 31-జనవరి-2023 నాటికి రూ.10,46,241/- (అక్షరాల పది లక్షల నలభై ఆరు వేల రెండు వందల నలభై ఒక్క రూపాయిలు మాత్రమే)	02-05-2023	12-09-2023 (సింబాలిక్ స్వాధీనత)	శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం మండలం, బుచ్చిరెడ్డిపాలెం గ్రామపంచాయతి ఏరియా, బుచ్చిరెడ్డిపాలెం గ్రామం, వావేరు మాజ్రా, సర్వే.నెం.143/1, 143/2, 144/1, 144/3, 156, 157/1, 157/3, వార్డు నెం.6, ప్లాట్ నెం.64, బ్లాక్ నెం.12, దగ్గరి పడమర డోర్.నెం.12-322లో మొత్తం ఎకరం 19.15 సెంట్లలలో ఎకరం 5.85 సెంట్లు మరియు అందు 160 చ.గ.లు లేదా 133.80 చ.మీ.ల భూమి మరియు అందు గల ఇల్లు ఈ దిగువ హద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం.165, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.163, **ఉత్తరం:** ప్లాట్ నెం.153.
2	శ్రీ నూతలపాటి వేణుగోపాల్ (రుణగ్రహీత) మరియు శ్రీమతి నూతలపాటి సుజాత (సహ-రుణగ్రహీత)	ది. 30-నవంబర్-2022 నాటికి రూ.20,26,096/- (అక్షరాల ఇరవై లక్షల ఇరవై ఆరు వేల తొంభై ఆరు రూపాయిలు మాత్రమే)	30-12-2022	12-09-2023 (సింబాలిక్ స్వాధీనత)	నెల్లూరు జిల్లా, నవలాకుల గార్డెన్స్, ప్రశాంతి నగర్, సబ్బుల ఫ్యాక్టరి ఏరియా, సర్వే.నెం.320/2, డోర్.నెం.25-5-368, పాత డోర్.నెం.28-945, 160 చ.గ.లు లేదా 133.80 చ.మీ.ల భూమి మరియు అందు గల ఇల్లు ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** కొలగాని సదాశివరావు గారి ఇల్లు, **దక్షిణం:** కొవ్వూరి రాధమ్మ గారి ఇల్లు, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** అర్ముగం నాధార్ గారి ఇల్లు.
3	శ్రీ తలమంచి నరేష్ (రుణగ్రహీత) మరియు మెస్సర్స్ శ్రీ నరేష్ మొబైల్స్ (సహ-రుణగ్రహీత)	ది. 30-నవంబర్-2022 నాటికి రూ.36,73,742/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల నలభై రెండు రూపాయిలు మాత్రమే)	30-11-2022	12-09-2023 (సింబాలిక్ స్వాధీనత)	నెల్లూరు జిల్లా, అల్లీపురం, నవలాకుల తోట, సర్వే.నెం.153/1, 153/2, ప్లాట్ నెం.3 దక్షిణ భాగంలో 161.16 చ.గ.లు లేదా 134.75 చ.మీ.ల భూమి మరియు అందు గల ఇల్లు ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** 22-6 వైడ్ లేపూట్ రోడ్డు, **దక్షిణం:** కంభం కాంతమ్మ గారి ప్లాట్ నెం.03 దక్షిణ భాగం, **పడమర:** ఉచ్చూరు రామమోహన్ రెడ్డి, **ఉత్తరం:** ప్లాట్ నెం.2.

తదుపరి వడ్డీలు మరియు వర్తించు అన్ని సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి కూడా బకాయిలు పూర్తిగా / వసూలు అగునంత వరకు / చెల్లింపు అగు తేది వరకు జరుపుబడు ఖర్చులతో కలిపి చెల్లించవలెను.

సదరు బకాయి మొత్తాన్ని ఋణగ్రహీత(లు) / చట్టబద్ధవారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు) చెల్లించుటలో విఫలమైనందున పైన వివరించిన స్థిరాస్తి / సెక్యూర్డ్ అస్సెట్స్‌ను సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని పైన తెలిపిన తేదిన హెచ్.డి.ఎఫ్.సి వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీత(లు) / చట్టబద్ధవారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

సదరు స్థిరాస్తులు / సెక్యూర్డ్ అస్సెట్స్‌లతో ఎటువంటి లావాదేవిలు జరుపరాదనియు మరియు ఒక వేళ ఎవ్వరైనా సదరు స్థిరాస్తులతో / సెక్యూర్డ్ అస్సెట్స్‌లతో ఏ లావాదేవి అయినా జరిపినచో హెచ్.డి.ఎఫ్.సి వారి తనఖాకి లోబడి ఉండునని ముఖ్యంగా ఋణగ్రహీత(లు) / చట్టబద్ధవారసులు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

ఋణగ్రహీత(లు) / చట్టబద్ధవారసులు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు) సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యత పై సదరు చట్టంలోని సెక్షన్ 13 లోని సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలు గమనించగలరు.

ప్రదేశము : విజయవాడ
తేది : 12-09-2023

సం/- అధీకృత అధికారి
హెచ్.డి.ఎఫ్.సి లిమిటెడ్

అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్

ప్రజాశక్తి-బిట్రగుంట: అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందని విశ్వనాథరావుపేట సర్పంచ్ గండూరి మంజుల అన్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట సచివాలయం 1,2 లలో నూతనంగా మంజూరు ఆయన పెన్షన్లను గురువారం సర్పంచ్ గండూరు మంజుల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి వాలంటరీల ద్వారా పెన్షన్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలిపారు. విశ్వనాథరావుపేట పంచాయతీ సచివాలయం 1 లో 19 ,సచివాలయం 2 లో 4 పెన్షన్ మంజూరయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వంలో తక్కువ పెన్షన్లు మంజూరు అయితే వాటిని పార్టీ నాయకులు వారి బంధువులకు ,10 పదివేల రూపాయలు డబ్బులు ఖర్చు పెట్టిన వారికి మాత్రమే ఇచ్చారని ,జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చి ఇంటింటికి తిరిగి వారికి అవసరమైన ప్రభుత్వ పథకాలను డైరెక్ట్ గా వారికే అందించేలా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహబూబ్ బాషా, ఉప సర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు ,వార్డు మెంబర్ ఏకే సుందర్ రాజ్, నాయకులు మద్దిబోయిన శేఖర్ యాదవ్, వార్డు సభ్యులు బొంత సుధీర్, భారతి, పద్మ, వాలంటరీ కిషోర్ ,శ్రీవల్లి ,సఫియా ,సందీప్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న సర్పంచ్

దగదర్తిలో 'జగనన్నకి చెబుదాం'

దగదర్తి-ప్రజాశక్తి: ప్రజలను ఇబ్బంది పెట్టకుండా వారి సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కలెక్టర్ జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్, జిల్లా అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ప్రజా సమస్యలను సావధానంగా వింటూ వారికి పరిష్కార మార్గం చూపుతూ అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. నిర్ణీత గడువులోగా పరిష్కారం కాకపోతే తనకు తెలియజేయాలని అర్జీదారులకు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల వద్దకే పాలన నినాదంతో జగన్ అన్నకి చెబుదాం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. మొత్తం 110 అర్జీలు వచ్చాయన్నారు.కార్యక్రమంలో ఆర్‌డిఒ శీనా నాయక్, జెడ్‌పిసిఇఒ చిరంజీవి, డిపిఒ సుస్మిత రెడ్డి, డ్వామా పీడీ వెంకట్రావు, పీడీడిఆర్‌డిఎ సాంబశివారెడ్డి, జిల్లా అధికారులు, తహశీల్దార్, ఎండిఒ, మండల సర్వేయర్, మండల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

పౌష్టికాహార వారోత్సవాలు

ప్రజాశక్తి-కావలి రూరల్: కావలి మండల పరిధిలోని తాళ్లపాలెం సచివాలయంలో గురువారం పౌష్టిక ఆహార వారోత్సవాల సందర్భంగా తల్లి పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడి ఎస్ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక పోషకాలు గల పౌష్టిక ఆహార పదార్థాలను గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా తీసుకుంటే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు అంగన్వాడి కార్యకర్తలు ఆ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించా లన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులకు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం కామేశ్వరి, అంగన్వాడి టీచర్లు అరుణ, జ్యోతి ,శశికళ ,ఉష, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిడిపిఒ

క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి రూరల్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి అండర్ 14 క్రీడా పోటీలు మండల కోఆర్డినేటర్ పి.చిరంజీవి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి బి.గోవిందయ్య,1 సిహెచ్ వెంకటసుబ్బయ్య,2లు పాల్గొని ప్రారంభించారు. పది హేడు సంవత్సరాల బాల, బాలికలకు, గురువారం మండల స్థాయి సెలక్షన్ పోటీలు స్థానిక జెడ్పి హైస్కూల్ లో నిర్వహించడం జరిగింది. ఈ ఆటల పోటీల్లో మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు స్కూల్స్ నుంచి దాదాపుగా నాలుగు వందల యాబై మంది క్రీడాకారులు ఈ సెలక్షన్ కు హాజరయ్యారు. బాల బాలికలకు వేర్వేరుగా వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, త్రో బాల్, క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒలు బి గోవిందయ్య,1 సిహెచ్ వెంకటసుబ్బయ్య,2 పిల్లలతో కలిసి సరదాగా కబడ్డీ పోటీలు ఆడి వారిని ఉత్సాహపరిచారు.కార్యక్రమంలో మండల పరిధిలోని వ్యాయామం ఉపాధ్యాయులు, క్రీడాకారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలిన కార్మికులు

ప్రజాశక్తి-మర్రిపాడు: జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జిల్లాలో జరిగిన బహిరంగ సభకు మండలం నుంచి అధిక సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు తరలివెళ్లారు. మండలంలో చనిపోయిన వారి క్లైయిమ్స్ ,ప్రసవమైన మహిళలు దాదాపు 100 క్లయిమ్స్ ఉన్నాయన్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలని,కార్మిక శాఖా అకౌంట్స్ నుండి ప్రభుత్వం తీసుకున్న రూ.800కోట్లు వెంటనే కార్మిక శాఖకు జమ చేసి పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి బత్తల రత్నయ్య డిమాండ్ చేశారు.కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల మండల కార్యదర్శి దండు జాన్సన్, మండలంలోని అనేక గ్రామాలు కార్మికులు పాల్గొన్నారు.

సభకు బయల్దేరుతున్న నాయకులు

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండల పరిధిలోని ధర్మవరం గ్రామానికి చెందిన కాలే వెంకటేశ్వర్లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో పెద్దిరెడ్డిపల్లి వద్ద మతి చెందిన విషయం అందరికి తెలిసిందే. ధర్మవరం గ్రామంలోని యువత పెద్దల సహకారంతో నాలుగు లక్షల 50 వేల రూపాయలు మతుని పిల్లల పేరుపై పెద్దిరెడ్డిపల్లి లోని యూనియన్ బ్యాంకులో డిపాజిట్ చేసి ఆ కుటుంబానికి గురువారం యూనియన్ బ్యాంక్ మేనేజర్ రవి రెడ్డి, స్థానిక పెద్దల ఆధ్వర్యంలో డిపాజిట్ బాండ్ ను అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ రవి రెడ్డి మాట్లాడుతూ మంచి సదుద్దేశంతో గ్రామస్తులు చేసిన కషి చాలా గొప్ప పరిణామమన్నారు. ధర్మవరం గ్రామ ప్రజలు ఇటువంటి కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తారని వారిని యూనియన్ బ్యాంక్ తరపున అభినందిస్తున్నామన్నారు. ఆ గ్రామంలో ఎవరికైనా ఆపద వస్తే పార్టీలతో కులాలతో సంబంధం లేకుండా అందరూ ఒక తాటి మీదకు వచ్చి ఆపదలో ఉన్న వారిని ఆదుకునే గ్రామమే ధర్మవరం గ్రామం అని కొనియాడారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ తిరుమలరావు, ఫీల్డ్ ఆఫీసర్ దిలీప్, బ్యాంకు సిబ్బంది మల్లి, రమణ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.


సాయం అందజేఉస్తున్న దృశ్యం

ఏపీలో మాఫియా రాజ్యం నడుస్తుంది..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్రంలో మాఫియా పాలన జరుగుతుందని మాజీ మంత్రి వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పట్టణంలో బస్టాండ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ నిరసనకు ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగన్మోహన్ రెడ్డి తన సొంత పనిమీద లండన్ కి వెళ్లి 43 కోట్లు ఖర్చుపెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎఫ్ఐఆర్‌లో పేరే లేని చంద్రబాబును అరెస్టు చేసి 600 కిలోమీటర్లు తిప్పుతూ చిత్రహింసలకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఎంతోమంది ప్రముఖులు చంద్రబాబు అరెస్టును చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తున్నారన్నారు. ఎన్నికల ముందు ఒక్క ఛాన్స్ ఇస్తే తన తండ్రి పరిపాలన చూపిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక అరాచక పాలన సాగిస్తున్నాడని దుయపట్టారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాబా పెంచలరావు , రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు సుంకర పెంచలయ్య చౌదరి కేత విజయభాస్కర్ రెడ్డి , చంద్రా వెంకటసుబ్బ నాయుడు , కౌన్సిలర్లు సురా భాస్కర్ రెడ్డి , మాదాల శ్రీనివాసులు నాయుడు , పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు , చెరుకూరు తిరుపతి నాయుడు, తది తరులు పాల్గొన్నారు.


మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

వైసిపిలోకి మేయర్ పునరాగమనం

ప్రజాశక్తి-నెల్లూరు

నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ తిరిగి తన సొంత గూటికి చేరుకున్నారు. గతంలో రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వెంట నడిచి వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. రాష్ట్ర రాజకీయాల్లో చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో మేయర్ స్రవంతి జయవర్ధన్ రాష్ట్ర వైసిపి నేతలను కలిసి తిరిగి సొంత గూటికి చేరిపోయారు. వైసిపిలో చేరిన మేయర్ దంపతులు గురువారం నగరంలోని వైసిపి జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డిలను వారి వారి స్వగృహంలో కలిసి ఆశిస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డిలను కలిసి నగర మేయర్ పోట్లూరి స్రవంతి, యువ నాయకులు పోట్లూరి జయవర్ధన్ లు పుష్పగుచ్చాలు అందించి, దుశాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

సిఎం వెంటే ఉంటా..

తాము రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వెంట పయనిస్తామని, రాజకీయ ప్రవేశం కల్పించి, సమాజంలో ఒక గుర్తింపు తీసుకొచ్చిన వైసిపి పార్టీలోనే కొనసాగుతామని మేయర్ స్రవంతి జయవర్ధన్ ప్రకటించారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ నందు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గత 5, 6 నెలల క్రితం జరిగిన సంఘటనలు అందరికి తెలిసినవేనని, ఆ సందర్భంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకి కొంత దూరంగా ఉండడం జరిగిందని, అయితే అది ఒక పొరపాటుగా భావిస్తున్నానని మేయర్ పేర్కొన్నారు. చేసిన పొరపాటును గుర్తించి వై.యస్.ఆర్ పార్టీ పెద్దలను కలవడం జరిగిందని, వారు కూడా సహృదయంతో పార్టీలోకి తిరిగి ఆహ్వానం పలికారన్నారు. వైసిపిలో తిరిగి చేరిన అనంతరం నగరానికి చేరుకొని పార్టీ పెద్దలు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, పార్లమెంట్ సభ్యులు, రూరల్ వై.సి.పి ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డిని, వ్యవసాయ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డిని, నగర శాసన సభ్యులు అనిల్ కుమార్ యాదవ్‌ని మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. ఇప్పటి నుంచి పార్టీ పెద్దల సూచనలు, సలహాల మేరకు ముందుకు సాగుతామని మేయర్ పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో రానున్న ఎన్నికలలో వై.సి.పి విజయం సాధించడం కోసం నా వంతు కషి చేస్తానని మేయర్ స్రవంతిజయవర్ధన్ తెలియజేశారు.

మాట్లాడుతున్న మేయర్

"జగనన్న ఆరోగ్య సురక్ష"పై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు: నగర పాలక సంస్థ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్ళి ఆ కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని, వారి ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని, కార్యక్రమంపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని కమిషనర్ వికాస్ మర్మత్ సచివాలయ హెల్త్ కార్యదర్శులకు సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిక్షణా సమావేశాన్ని నగర పాలక సంస్థ కార్యాలయంలో డాక్టర్.ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించి, వర్చువల్ గా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15వ తేదీ నుండి నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలును అధికారులంతా సమీక్షించనున్నారని తెలిపారు.కార్యక్రమం అమలులో భాగంగా నగర పాలక సంస్థ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్ళి ఆ కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని, వారి ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపడం, ఆలాగే ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొనేలా ఆరోగ్య శ్రీ పథకంపై అవగాహన కల్పించాలని హెల్త్ సెక్రెటరీలను కమిషనర్ ఆదేశించారు.

దీక్షలో నినాదాలు చేస్తున్న నాయకులు

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు గురువారం రెండవరోజు కొనసాగాయి.నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కావలి రూరల్ మండల, పట్టణ పార్టీ శ్రేణులు దీక్షలో ఆయనతో కలిసి కూర్చున్నారు.మాజీ ముఖ్యమంత్రి వర్యులు, టిడిపి అధినేత శ్రీ నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా... రెండవ రోజు దీక్షలో తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు వందలాదిగా తరలివచ్చారు.అక్రమంగా అరెస్టు చేసిన బాబుని వెంటనే విడుదల చేయాలి", "సీఎం డౌన్ డౌన్", "చేతకాని సీఎం దిగిపోవాలి", "సైకో పోవాలి– సైకిల్ రావాలి", "తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి", "మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ కార్యాలయ ప్రాంగణం మారు మోగింది. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పొట్లూరుశ్రీనివాసులు, గుత్తికొండ కిషోర్‌బాబు, పోతుగంటి అలేఖ్య, కమతం ప్రసాద్, మంచాలప్రసాద్, బూచి రవియాదవ్, తదితతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు: మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ కోవూరులో టీడీపీ ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా గురువారం కొడవలూరు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు. మండల అధ్యక్షులు కోటంరెడ్డి అమరేంద్ర రెడ్డి నాయకత్వంలో రెండవరోజు రిలేదీక్ష లో కోవూరు టిడిపి ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి తో కలిసి కూర్చుని చంద్రబాబు నాయుడు కి సంఘీభావం తెలియజేశారు. ఈ నిరంకుశ పాలనకు జిల్లా రైతులు సంఘ నాయకులు నంది పోగు రమణయ్య, కోవూరు నియోజకవర్గం కార్యదర్శి సిపిఐ మున్వర్, వ్యవసాయజిల్లా కార్మికులు ఉపాధ్యక్షులు దండూరి కామేశ్వరి రావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి ఎఝ్దానీ, ప్రజా నాట్య మండలి విజయ్, టీడీపీ నేతలు కోడూరు ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సమాధి శ్రీనివాసులు, ఇంతా మల్లారెడ్డి, చైతన్య, నాటక రాణి వెంకటే, నాశం ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ప్రజల మద్దతు ఎప్పుడు ఉంటుందని బోగోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు తెలిపారు. చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా గురువారం బోగోలు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు తాళ్లూరు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి ఎల్ మాధవరావు, జిల్లా నాయకులు ఎల్ సుదీర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి: టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమమని, చివరకు న్యాయమే గెలుస్తుందని కాకర్ల ట్రస్ట్ చైర్మన్, నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల సురేష్ అన్నారు. బాబుకు తోడుగా మేము సైతం అనే కార్యక్రమం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు తలప నేని మధుసూదన్ ,గంట అశోక్ ఆధ్వర్యంలో గురువారం రిలే నిరాహార దీక్ష జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకర్ల సురేష్ పాల్గొని దీక్షలో కూర్చున్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఆత్మకూరు గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇందుకు ఎటువంటి ప్రవేశ రుసుము లేదని తెలిపారు.శిక్షణ అనంతరం సర్టిఫికెట్, ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణలో చేరబోవు విద్యార్థులకు కనీస వయసు 18 సంవత్సరాలు. గరిష్ట వయసు 35 సంవత్సరాల లోపు ఉండవలెనని తెలిపారు. విద్య అర్హతలు టెన్త్ క్లాస్, ఇంటర్మీడియట్, డిగ్రీ కనీస విద్యార్హత టెన్త్ తప్పని సరిగా పాస్ అయి ఉండవలెనని తెలిపారు. ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు.. స్కిల్ హబ్ కోఆర్డినేటర్...9182799405 ,9491284199 నంబర్లకు సంప్రదించగలరు.

ఘనంగా హిందీ దివస్

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా బాలికల విద్యాలయంలో హిందీ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ భాష, యొక్క ప్రాముఖ్యతను హిందీ ఉపాధ్యాయిని వి.శైలజ, విద్యార్థునులకు తెలియజేశారు. మీరాబాయి, ఝాన్సీ లక్ష్మీబాయి, హిందీ పండిత్ తులసీదాస్, సావిత్రి బాయి పూలే, వంటి పలు వేషధారణలుతో విద్యార్థునిలను తీర్చి దిద్దారు. అనంతరం నత్య ప్రదర్శనలు, వ్యాసరచన పోటీలు, సంస్కతిక కార్యక్రమాలును నిర్వహిం చారు. హెడ్స్ సంస్థ నిర్వహించిన మండల స్థాయి వసరచన పోటీల్లో 3,4 ర్యాంకు వారికి ప్రశంస పాత్రలు అందజేశారు యీ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

17న రూబీ జూబ్లీ వేడుకలు

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని గండిపాలెం గురుకుల పాఠశాలలో ఈనెల 17వ తేదీ ఆదివారం రూబీ జూబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ పుష్ప రాజ్ తెలి పారు.

గురువారం ఆయన మాట్లా డుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమా వేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పూర్వ విద్యార్థులందరూ ఒకే వేదిక పై ఉంటే చూడముచ్చటగా ఉండేందుకు గురుకుల పాఠశాలలో 1983 నుండి ఇప్పటివరకు చదివిన, చదువుతున్న విద్యార్థులు, గురువులు, బోధ నేతర సిబ్బంది 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ సమా వేశం నిర్వహించామన్నారు. ఈ ఆత్మీయ సమావేశానికి అందరూ హాజరు కావాలని పేర్కొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని గండిపాలెం శివారు ప్రాంతంలోని రైస్ మిల్లు వద్ద అనుమానాస్పదంగా గురువారం ఓ వ్యక్తి మతి చెందినట్లు స్థానికులు గుర్తించారు. ఈ విషయం తెలుసుకున్న సిఐ.వి.గిరిబాబు సంఘ టన స్థలానికి చేరుకొని మతదేహాన్ని పరిశీలించారు. చుట్టుపక్కల ప్రజలు మతుడు ఇసుకపల్లి గ్రామానికి చెందిన రమణయ్య 36 గా పేర్కొన్నారు.

ఈ విషయం చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు తెలియడంతో మతదేహాన్ని చూసేందుకు రైస్ మిల్లు దగ్గరికి ప్రజలు చేరుకున్నారు. మతికి గల కారణాలు తెలియ రాలేదు. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వీరితోపాటు ఏఎస్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి-కోవూరు

:మండలంలోని అన్ని పంచాయతీలలో వినాయక విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సిఐ రామకృష్ణ, ఎస్ఐ రంగనాథ్‌గౌడ్ తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ మండల పరిధిలోని 10 పంచాయతీల్లోని అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాలు పందిళ్ళు, మండపాలు మైకులు ప్రోగ్రామ్స్ మొదలగునవి ఏర్పాటు చేసుకునే వారు ఉత్సవ నిర్వాహకులు తప్పని సరిగా ముందస్తు పోలీసు అనుమతి పొందాలని తెలిపారు. పోలీస్ సేవా కేంద్రంలో దరఖాస్తులు కమిటీలు వివరాలతో అందజేయాలన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు కేంద్రం పనిచేస్తుందన్నారు. ఉత్సవ నిర్వాహకులు, మండపాలు ఏర్పాటు చేసేవారు కచ్చితంగా పోలీసుల అనుమతుల కోసం వారు అందించే నమూనా దరఖాస్తుపై ఉత్సవ కమిటీ పేరు, విగ్రహం పెట్టే ప్రదేశం, తేదీ, విగ్రహం ఎత్తు, నిమజ్జనం చేసే తేదీ, ఊరేగింపు చేసే తేదీ, నిమజ్జనం చేసే ప్రదేశం అందులో స్పష్టంగా నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ స్థలంలో స్థానిక సచివాలయంలో ప్రయివేటు స్థలమైతే యజమాని నుంచి అనుమతి తీసుకోవాలని తెలిపారు. ఎక్కడ కూడా బలవంతపు చందాలు వసూలు చేయరాదన్నారు. విగ్రహాన్ని ఉంచేందుకు పటిష్టమైన వేదికను ఏర్పాటు చేసుకోవాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎటువంటి ఘర్షణలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు బాక్స్ టైప్ స్పీకర్లు మాత్రమే వినియోగించాలని రాత్రి సమయంలో మండపం వద్ద తప్పనిసరిగా కమిటీ సభ్యులు కాపలా ఉండాలన్నారు. అనుమతులు లేకుండా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై తగిన కఠినమైన చర్యలు చేపడతామని తెలిపారు.

జనసేన పొత్తు శుభపరిణామం

ప్రజాశక్తి-ఉదయగిరి

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ టిడిపితో పొత్తు శుభపరిణామని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్పీ మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ టిడిపి తో కలిసి పోటీ చేస్తారని పొత్తులకు ముందుకు రావడం పవన్ కళ్యాణ్ రాష్ట్ర సంక్షేమం అభివద్ధి కోసం చంద్రబాబు నాయుడు తో కలిసి ముందుకు సాగాలని నిర్ణయం చరిత్రను నిర్ణయిస్తుందన్నారు.



కారును ఢీకొన్న లారీ నలుగురికి గాయాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు: హెచ్ పి గ్యాస్ లోడు లారీ, కారును ఢీకొనడంతో నలుగురికి గాయాలయ్యాయి. ఈసంఘటన మండలంలోని కాకొల్లు వారి పల్లి గ్రామ సమీపంలోని 565 జాతీయ రహదారిపై గురువారం వేకువజామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అనంతపురం నుంచి గ్యాస్ లోడు లారీ ప్రకాశం జిల్లా కనిగిరి కి వెళ్తున్న నేపథ్యంలో వైఎస్ఆర్ కడప జిల్లా మైలవరం కు చెందిన నలుగురు వ్యక్తులు విజయవాడలో బయలుదేరి స్వగ్రామానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో కాకోల్లు వారి పల్లి సమీపంవద్దకు వచ్చే సరికి అదుపుతప్పి లారీ, కారును ఢీ కొట్టింది. ఈ సంఘటనలో కారులోని నలుగురు వ్యక్తుల్లో కార్ డ్రైవర్ సుఫాల్ కుడి వైపు కాలు కు తీవ్ర గాయాలయ్యాయి. మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లారీ డ్రైవర్ ఖాజా పోలీసుల అదుపులో ఉన్నాడు. వివరాలు సేకరిస్తున్నట్లు ఎస్ఐ విజయ్ శ్రీనివాస్ తెలిపారు.

పరామర్శిస్తున్న సిఐ

క్షతగాత్రులకు పరామర్శ

ప్రజాశక్తి-ఉదయగిరి: బస్సు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రుల వివరాలను అడిగి తెలుసుకుంటున్న సిఐ గిరిబాబు. గురువారం ఉదయం సిఐ. వి. గిరిబాబు, ఎస్ ఐ.కే.ఇంద్రసేనారెడ్డిలు క్షతగాత్రులను పరామర్శించి ప్రమాదగ్గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉదయగిరి ఆర్టీసీ డిపోకు చెందిన బెంగుళూరు –ఉదయగిరి బస్సు బెంగళూరు నుండి ఉదయగిరి కి వస్తుండగా పిపి కుంట సమీపంలో ముందు వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్‌ను ఢీకొని ఈ ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. ఈ ఘటనలో సీతారామపురం మండలం, రంగనాయడు పల్లి గ్రామానికి చెందిన దుద్దిపోగు శోభకు,ఉదయగిరి బీసీ కాలనీకి చెందిన అచ్చమ్మ, తిరుపతమ్మలకు, దండుపాలెంకు చెందిన ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల వివరాల మేరకు తెల్లవారుజామున ఈ సంఘటన జరగడంతో బస్సులో ఉండే ప్రయాణికులు బెంబేలెత్తి పోయారు. ఈ సంఘటన జరిగిన వెంటనే 108 నందిపాడు వరకు బస్సు ఉదయగిరి కి ఆటో సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలి వచ్చామని బాధితులు పేర్కొన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కొడవలూరులో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-కొడవలూరు: ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసమే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టిందని అదనపు డిఎంహెచ్ఒ డాక్టర్ ఖాదరవల్లి తెలిపారు. కొడవలూరు పిహెచ్‌సి ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై వైద్య సిబ్బందికి గురువారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఆరోగ్యకరంగా ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేబడు తోందన్నారు.కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపీడీఓలతో పాటు వివిధ శాఖల సిబ్బంది సహకారం ఉందని చెప్పారు.

మంత్రిని కలిసిన రాజగోపాల్ రెడ్డి

ప్రజాశక్తి-ఉదయగిరి: మెట్ట ప్రాంత అభివద్ధికి సహకరించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం హైదరా బాదులో కేంద్ర మంత్రి స్వగహంలో మర్యాద పూర్వకంగా నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ,ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి కలిసి వారు మాట్లాడారు.

శరవేగంగా జలజీవన్ మిషన్ పనులు

ప్రజాశక్తి-ఉదయగిరి:

తాగునీటి ఎద్దడి నివారించేందుకు జల జీవన్ మిషన్ పథకం కింద పనులు శరవేగంగా చేపడుతున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ. పి జగన్నాథం పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ పనులకు సంబంధించి 89 లక్షలు రూపాయలు మంజూ రయ్యాయని తెలిపారు.

డాక్యుమెంటు పోయినది

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, తోటపల్లి గూడూరు మండలం, కోవెరపాళెం గ్రామానికి చెందిన **తలమంచి సురేంద్రబాబు,** తండ్రి **శంకరయ్య** (లేట్) పేరుతో వున్న **917/1a4** లో **74 సెంట్లు 1010/3 లో 20 సెంట్లు** కు సంభందించిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ పోయినవి. తోటపల్లి గూడూరు మండల హెడ్ క్వార్టర్స్ పరిధిలో జెరాక్స్ తీయించేందుకు వెళుతుండగా మార్గమధ్యలో పోయినవి. ఎవరికైనా దొరికినచో తోటపల్లి గూడూరు మండల పోలీస్ స్టేషన్‌లో గానీ లేదా ఈ క్రింది అడ్రస్సుకు గానీ తెలియజేయగలరు.

ఇట్లు
తలమంచి సురేంద్రబాబు
తండ్రి **శంకరయ్య** (లేట్)
కోవెరపాళెం గ్రామం,
తోటపల్లి గూడూరు మండలం, నెల్లూరు జిల్లా.
సెల్: **99891 91474.**